క్లుప్తంగా

విజిట్ రిజిస్టర్ల నిర్వహణపై జేసీ సంతృప్తి



ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న జేసీ, ఆర్వో లావణ్యవేణి

దెందులూరు: దెందులూరు నియోజకవర్గ ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద విజిటర్ల రిజిష్టర్ నిర్వహణపై జాయింట్ కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ బి.లావణ్యవేణి సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద విజిటర్ల రిజిష్టర్ అత్యంత కీలకమన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌కి మూడంచెల భద్రత, సీసీ కెమెరాలు, తాళాలకు సీళ్లతో పాటు అతి ముఖ్యమైనది విజిటర్ల రిజిష్టరేనన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వహించే ఉద్యోగులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.

అబ్బయ్యచౌదరి విజయం సాధించడం తథ్యం



పోకల రాంబాబు

దెందులూరు: కొఠారు అబ్బయ్యచౌదరి దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండవసారి విజయం సాధించడం తథ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు, కాపు సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షుడు పోకల రాంబాబు అన్నారు. ఆదివారం దెందులూరులో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్న పథకాలతో పాటు దెందులూరు నియోజకర్గంలో రూ.3,400 కోట్లతో చేసిన అభివృద్ధి, సంక్షేమం కొఠారు అబ్బయ్య చౌదరి సున్నితమైన ప్రవర్తన రెండవసారి ఆయన విజయానికి బావుటా ఎగుర వేసేందుకు బాటలు వేశాయన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ప్రధాన రహదారులు, లింకు రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్‌లో 70 ఏళ్ల నుంచి 10 జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న జూనియర్ కళాశాలల ఏర్పాటు, బలివే వంతెన, కొల్లేరు అభివృద్ధి ఇలా ఎంతో అభివృద్ధి నియోజకవర్గంలో కనిపిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పట్టారని, పది రోజుల్లో వెలువడే ఫలితాలు రాష్ట్రంలో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు, అబ్బయ్యచౌదరి రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని అన్నారు.

అండర్‌పాస్ నిర్మాణంలో జాప్యం



అండర్‌పాస్‌పై రేకు ఏర్పాటు చేయని దృశ్యం

దెందులూరు : దెందులూరు– అలుగులగూడెం గ్రామాల మధ్య రైల్వే క్రాసింగ్ గేటు వద్ద నిర్మించిన అండర్‌పాస్ నాలుగు మండలాల ప్రజల ప్రయాణానికి ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుంది. అండర్‌పాస్‌కు రెండువైపులా పైకప్పు భాగంలో ఖాళీగా ఉంచారు. జూన్ నుంచి వర్షాకాలం కావడంతో వర్షం నీరంతా కిందకు దిగి రెండు వైపులా సెంటర్ ప్రాంతానికి చేరి చెరువులా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజలు అంటున్నారు. రైల్వే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వర్షాకాలం ప్రారంభం కాకముందే పైకప్పు భాగంలో రేకులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అప్పనవీడులోని అభయాంజనేయస్వామి

పెదపాడు: అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఆలయ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, అర్చన ఉదయం 6గంటలకు దాతల గోత్రనామాలతో పూజలు, ఉదయం 7గంటలకు 1008 గులాబి పూలతో ప్రత్యేక పూజ, ఉదయం 9గంటలకు భజన కార్యక్రమం, సుందరకాండ పారాయణ, సాయంత్రం 6గంటలకు వెండి బంగారు పుష్పాలతో స్వామివారికి ప్రత్యేక పూజ, నక్షత్ర హారతి అందిస్తారు. అనంతరం జై హనుమాన్ భజన మండలి హనుమాన్ జంక్షన్ వారితో కోలాటం ప్రదర్శన, అనంతరం రఘు మ్యాజిక్ షో, మిమిక్రీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. రాత్రి 9గంటలకు స్వాతి ఆర్కెస్ట్రా భీమవరం వారితో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు



కంఠమనేనివారిగూడెం చెరువులో మట్టి తవ్విన దృశ్యం



జోగన్నపాలెంలో మైనర్ ఇరిగేషన్ చెరువులో మట్టి తవ్వుతున్న దృశ్యం

- పంట కాలువ గట్లను తవ్వి మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు
- అన్యాక్రాంతమవుతున్న మైనర్ ఇరిగేషన్ చెరువుల గర్భం, గట్ల మట్టి

దెందులూరు: నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ చెరువులు, రైతువారి భూముల్లో మట్టి అన్యాక్రాంతమవుతోంది. యథేచ్ఛగా పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లు జేసీబీలతో మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మట్టిని తవ్వాలన్నా, తరలించాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరి. జీవో లేకుండా ప్రభుత్వ అధికారులు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వరు. ఇప్పటివరకు మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మట్టి తవ్వడానికి ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు అక్రమార్కులు జేసీబీలతో కాలువ గట్లు, చెరువుల్లోని మట్టిని తవ్వేస్తూ సహజ సంపదను దోచుకుంటున్నారు. పొలాల్లో మెరక వేస్తున్నామంటూ మట్టిని తరలిస్తున్నారు. దోసపాడు, కంఠమనేనివారిగూడెం, జోగన్నపాలెంతోపాటు అనేక గ్రామాల్లో మట్టి దోపిడీ కొనసాగుతోంది. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువస్తేనే అధికారులు ఘటనా స్థలానికి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్ గ్రామస్థాయి ఉద్యోగులు, మండలస్థాయి ఉద్యోగులు పరిశీలనకు ఘటనా స్థలానికి వస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కులు విచ్చలవిడిగా మట్టిని తవ్వి తరలించడంతో మైనర్ ఇరిగేషన్ చెరువుల గట్లు అన్యాక్రాంతమవుతున్నాయి.

అనుమతుల్లేకుండా మట్టి తవ్వకం నేరం



ఏ గ్రామంలోనైనా మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మట్టిని ప్రభుత్వ అనుమతుల్లేకుండా తవ్వడం చట్టరీత్యా నేరం. ఇలా గ్రామాల్లో మైనర్ ఇరిగేషన్ చెరువుల్లోని మట్టిని తవ్వుకుంటూ వెళితే సహజ సంపద అంతరించిపోతుంది. ఈ విధానానికి శాశ్వత పరిష్కారం చూపాలి.

– పాకలపాటి శ్రీనివాసరావు, కోపరేటివ్ సొసైటీ చైర్మన్, జోగన్నపాలెం

చెరువులన్నీ గోతులమయం



మైనర్ ఇరిగేషన్ చెరువులు ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వడం సాధారణమైంది. మట్టి తవ్వుతూ చెరువును మరింత లోతుగా ఏర్పాటు చేస్తే ఎలా. భవిష్యత్తులో ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. అధికారుల నిరంతర పర్యవేక్షణ, పరిశీలన లేకపోవడం బాధాకరం.

– నిట్టా గంగరాజు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల నాయకులు

చెరువుల్లో మట్టి తవ్వకం నిషేధం



చెరువుల్లో మట్టి తవ్వకం నిషేధం. ఏ గ్రామంలోనైనా మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో మట్టి తవ్వితే జేసీబీలను, ట్రాక్టర్లను సీజ్ చేస్తాం. పోలీసులు ద్వారా కేసు నమోదు చేయించి కఠిన చర్యలు తీసుకుంటాం. అన్ని మండలాల ఇరిగేషన్ అధికారులకు పర్యవేక్షణపై ప్రత్యేక ఆదేశాలు ఇస్తాం.

– అర్జునరావు, డివిజనల్ ఇంజనీర్

దివ్యాంగ విద్యార్థులకు అందుబాటులో వసతి గృహాలు

దెందులూరు: దివ్యాంగులైన శారీరక వైఫల్యం, దృష్టి లోపం, మూగ, చెవుడు, బధిరులు మూడవ తరగతి నుంచి పీజీ స్థాయి వరకు చదువుతున్న వారికి ఏలూరు కోటదిబ్బ ప్రాంతంలో వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి, డిప్యూటీ కలెక్టర్ పి.రాకడమణి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్మీడియట్‌లో చేరేవారు, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరేవారే విభిన్న ప్రతిభావంతులు వసతి పొంది విద్యనభ్యసించవచ్చన్నారు. ఒక్క సారి 3వ తరగతిలో ప్రవేశం పొందిన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా పోస్టు గ్రాడ్యుయేట్ వరకు వసతి పొందవచ్చన్నారు. ఈ వసతి గృహంలో ప్రవేశం పొందిన వారికి ఉచిత భోజన వసతితో పాటు నాలుగు జతల దుస్తులు, దుప్పట్లు, ట్రంకు పెట్టె, నోటు పుస్తకాలు, ప్రతి రోజూ కోడిగుడ్డు, వారంలో రెండు, మూడు రోజులు చికెన్‌తో భోజనం అందిస్తామన్నారు. కాస్మొటిక్స్ ఛార్జీలు కింద 3వ తరగతి నుంచి 6వ తరగతి వరకు విద్యనభ్యసించే బాలురకు నెలకు రూ.175, బాలికలకు రూ.130 చెల్లిస్తామన్నారు. 7వ తరగతి నుంచి ఉన్నత విద్యనభ్యసించే యువకులకు నెలకు రూ. 200, యువతులకు రూ.200 చెల్లిస్తున్నామన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా సాఫ్టనర్సులు కూడా ఉన్నారన్నారు. జిల్లాలో దివ్యాంగులైన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాకడమణి కోరారు. మరిన్ని వివరాలకు 8142938379, 9394004882 నంబర్లకు వివరాలు అడిగి తెలుసుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు నేరుగా వచ్చి వసతి గృహాలను సందర్శించవచ్చునన్నారు.

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



భీమడోలులో విశేషాలంకరణలో సాయిబాబా



నవగ్రహ దేవతల నృత్యరూపకంలో బాలికలు

భీమడోలు: భీమడోలులో ప్రసిద్ధిగాంచిన సద్గురు షిర్డిసాయిబాబా ఆలయంలో ఆదివారం 27వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సాయిబాబాను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సాయి నామ సంకీర్తనలతో ఆలయ ప్రాంతమంతా మార్మోగింది. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య భజన మండలి వారితో కోలాటం నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి బాబాను దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి.సూర్యనారాయణరాజు, ఎం.లక్ష్మణరావు, జి.భాస్కరరావు, పుప్పాల వెంకటేశ్వరరావు, వై.వీరరాఘవులు, తుమ్మల ఉమామహేశ్వరరావు, ఎం.సత్యనారాయణ, గంధం వెంకట్రావు, ఈడే సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న కోలాట నృత్య ప్రదర్శన

సైనికుల త్యాగాలకు ప్రజల మద్దతు కోరుతూ పాదయాత్ర



కైకరం చేరుకున్న స్వామీజీకి స్వాగతం పలుకుతున్న స్థానికులు

ఉంగుటూరు: దేశ సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న త్యాగాలకు గుర్తుగా వారికి దేశవ్యాప్తంగా మద్దతు పలకాలనికోరుతూ కాశీనుంచి కన్యాకుమారికి పాదయాత్ర చేపట్టినట్లు శివకరణ్ సింగ్‌స్వామీజీ తెలిపారు. శనివారం రాత్రి కైకరం చేరిన ఆయనకు స్థానికులు బస ఏర్పాటుచేశారు. ఉంగుటూరు, నారాయణపురం, చేబ్రోలు, మీదుగా పాదయాత్ర కైకరం చేరుకుంది. కైకరం విజ్ఞాన భారతి పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ వారికి ఆశ్రయం కల్పించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివకరణ్ సింగు స్వామీజీ 2022 మార్చి 25న ఉత్తరప్రదేశ్ నుంచి పాదయాత్రగా బయలు దేరి 2022 నవంబర్ 30న కాశ్మీరు చేరుకున్నారు. అక్కడినుంచి కన్యాకుమారికి బయలుదేరారు. సరిహద్దులో పనిచేసే సైనికులకు మద్దతు కావాలని కోరుతూ ప్రార్థిస్తున్నట్లు స్వామీజీ తెలిపారు. స్వామీజీతో పాటుగా పాదయాత్రలో మండలంలోని బీజేపీకార్యకర్తలు విద్యాసాగర్, మెట్ట సత్యనారాయణ, నూకల రోహిత్‌నాయుడు పాల్గొన్నారు.

ఘంటా ప్రసాద్ పరామర్శ

దెందులూరు: వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాద్ ఆదివారం పెదపాడు గ్రామానికి చెందిన రెళ్ల రమణ సతీమణిని పరామర్శించారు. ఆమె కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ధైర్యం చెప్పి, త్వరితగతిన కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రమణ సతీమణికి మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యులను ఘంటా ప్రసాద్ కోరారు.

నేడు రాట్నాలమ్మ హుండీ లెక్కింపు

పెదవేగి : రాట్నాలమ్మ దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ సతీష్‌కుమార్ అన్నారు. పెదవేగి మండలం రాట్నాలకుంటలో ఈ నెల 27న సోమవారం ఉదయం 8 గంటలకు అమ్మవారి ఆలయ ముఖ మండపం వద్ద దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కించనున్నట్టు కార్యనిర్వహణాధికారి చెప్పారు.

సమాజ సేవలో మానవత ముందంజ



నారాయణపురంలో మానవత సమావేశంలో మాట్లాడుతున్న జానకిరామరాజు

ఉంగుటూరు: సమాజ సేవలో మానవత ముందంజలో ఉందని మానవత సంస్థ విస్తరణ కన్వీనర్ సాగిరాజు జానకిరామరాజు అన్నారు. ఆదివారం నారాయణపురంలో మానవత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మానవత మండల అధ్యక్షుడు గంజి రవి అధ్యక్షత వహించారు. జానకిరామరాజు మాట్లాడుతూ మానవత మండల శాఖ విస్తృతమైన సేవలు అందజేస్తుందన్నారు. సభ్యత్వాలు పెంచాలని కోరారు. సమావేశంలో మానవత సంస్థ ప్రతినిధులు రీజియన్ పుప్పాల గోపి, గుణ్ణం బుల్లాబ్బాయి, అడపా శ్రీనివాసు, సీతాల సత్యనరాయణ, వుసులూరి ప్రకాష్, సూర్యనారాయణరాజు, గురివెల్లి రాజరావు, కోనే వీరవెంకట సత్యనారాయణ, పొండ్రాకలు శ్రీనివాసరావు, పాతూరి వంశీ పాల్గొన్నారు.

బాల్యమిత్రుల ఆత్మీయ సమ్మేళనం



భీమడోలు ఉన్నత పాఠశాలలో కలిసిన బాల్యమిత్రులు

- 34 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు
- భీమడోలు ఉన్నత పాఠశాలలో సందడి

భీమడోలు: భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1986–90లో చదువుకున్న బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. పూర్వ విద్యార్థుల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇదే పాఠశాలలో ఐదేళ్ల పాటు చదువుకున్న వారంతా పదో తరగతిని పూర్తి చేసుకుని 34 ఏళ్లు అయ్యింది. దీనితో ఎప్పుడా అని ఎదురు చేస్తున్న బాల్యమిత్రులంతా ఒక చోటుకు చేరుకుని తమ మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. బాల్య మిత్రులను కలవడంతో వారి ఆనందానికి అవధుల్లేవు. తాము చదువుకున్న తరగతి గదులను, పరిసరాల్లో కలియతిరిగి తమ మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. వారంతా ఐదు పదుల వయస్సులోనూ చిన్నపిల్లలుగా మారి ఆ పరిసరాల్లో కలియ తిరుగుతూ, మారిన తరగతి రూపురేఖలను చూసి పరవశించిపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండను సైతం లెక్క చేయకుండా తమ బాల్యస్నేహితులతో ఆ కుటుంబ నేపథ్యాన్ని పంచుకున్నారు. అనంతరం వారంతా గ్రూపు ఫొటోలు దిగారు. నిర్వహణా కమిటీ సభ్యుడు గెడా కృష్ణ ప్రసాద్, గంధం సురేష్, రంకిరెడ్డి శేఖర్, కరణం మోహనశ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

భీమడోలు: గుండుగొలనులో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈనెల 19 నుంచి 24 వ తేదీ వరకు ఆలయంలో కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అన్న ప్రసాద వితరణ చారిటబుల్ ట్రస్ట్, దేవదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ వగ్వాల మీనా కుమారి అచ్యుతరామారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వగ్వాల భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ మామిళ్లపల్లి కాశీబాబు, ఈవో కె.వంశీ పాల్గొన్నారు.

నేటి నుంచి సువార్త స్వస్థత సభలు

పెదవేగి : దుగ్గిరాల్లో సోమవారం నుంచి నాలుగు రోజులు పాటు సువార్త స్వస్థత సభలు నిర్వహిస్తున్నట్లు హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ ఈడి కృపదానం తెలిపారు. ఆదివారం ఆయన దుగ్గిరాల్లో మాట్లాడుతూ పెదవేగి మండలం దుగ్గిరాలలోని పర్వతనేని బాబ్జి స్థలంలో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు సువార్త స్వస్థత సభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ ప్రత్యేక సువార్త సభలకు వాక్యోపదేశకులుగా పాస్టర్ ఎస్ రాజశేఖర్, పాస్టర్ జెర్మియా, పాస్టర్ ఫ్రెడిపాల్, పాస్టర్ క్రాంతి పాల్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ఈ ప్రార్థనల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిబంధనలు పాటించాలి



దాబా యాజమానులకు ఎన్నికల నిబంధనలు వివరిస్తున్న సీఐ బీబీ రవికుమార్, ఎస్సై వై.సుధాకర్

భీమడోలు: ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లోని దాబా యాజమానులంతా సమయపాలన పాటించాలని, లేని పక్షంలో ఎన్నికల ఉల్లంఘన కేసులు నమోదు చేస్తామని భీమడోలు సీఐ బీబీ రవికుమార్ అన్నారు. భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వై.సుధాకర్‌తో కలిసి ఆయన ఆదివారం రాత్రి దాబా యాజమానులతో సమావేశమై ఎన్నికల నిబంధనలు, పని వేళలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్‌కు మరో 9 రోజుల గడువు ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో దాబాలు రాత్రి 10.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి హోటల్ వద్ద సీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా దాబా యాజమానులు పోలీసులకు సహకరించాలన్నారు. మండలంలోని జాతీయ, రాష్ట్రీయ రహదారులతో పాటు గ్రామాల్లోని దాబా యాజమానులు నిబంధనలను పాటిస్తూ తమ కార్యకలాపాలు సాగించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన నిలయాలు

భీమడోలు: విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన నిలయాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం వేసవి శిక్షణ తరగతులు ఉల్లాసభరిత వాతావరణంలో కొనసాగాయి. భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండే సుధాకర్ చిన్నారులకు పలు అంశాలపై శిక్షణ అందించారు. గ్రంథపాలకులు డీఎస్‌టీ అమర్‌నాథ్, జి.నాగమణి, పెద్దలు ధర్మరాజు పాల్గొన్నారు.

వేసవి శిబిరాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత వృద్ధి

పెదవేగి : వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని పెదవేగి శాఖ గ్రంథాలయం గ్రంథపాకుడు తోట అరుణ్‌కుమార్ అన్నారు. పెదవేగిలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఆదివారం పలువురు విద్యార్థులు గ్రంథపఠనం చేశారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో గ్రంథపఠనం ఒక భాగం కావాలన్నారు. అప్పుడే ఆ విద్యార్థి ఉన్నతమైన జీవితాన్ని అందుకుంటారని చెప్పారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్ పి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రముఖుల కథలు, జీవిత చరిత్రలు విద్యార్థులకు వివరించారు. ఈ విజ్ఞాన శిబిరంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – దేవాదాయ ధర్మాదాయ శాఖ

[illegible] బహిరంగ వేలం ప్రకటన

[illegible]

క్ర. సం.	[illegible] గ్రామము పేరు	సర్వే నెంబరు	విస్తీర్ణము ఎ.సెం.	ధరావత్తు రూ.	లీజుకాల పరిమితి	[illegible]
1	[illegible]	15/13, 18/15, 20/1, 20/2, 20/3, మొత్తము	3.17, 0.48, 1.22, 16.32, 0.36, 19-08	10000/- రూ.	2024-25 నుండి 2026-27 వరకు	29.05.2024 ఉదయం 10.00 గం.లకు [illegible]
2	[illegible]	3	16.75	8000/-	2024-25 నుండి 2026-27 వరకు	29.05.2024 ఉదయం 10.00 గం.లకు [illegible]
3	[illegible]	32/2బి	0.29	10000/-	2024-25 నుండి 2026-27 వరకు	[illegible]
	[illegible]	32/2బి	0.28	10000/-	2024-25 నుండి 2026-27 వరకు	28.05.2024 [illegible]
4	[illegible]	284/7, 317/7	2.94, 2.5	3000/-, 1500/-	2024-25 నుండి [illegible]	30.05.2024 ఉదయం 10.00 [illegible]
5	[illegible]	671/2, 674/4, 672/5, 672/6, 676/8, 677/5, మొత్తము, 1187, [illegible]	0.72, 0.19, 0.92, 1.42, 1.14, 2.16, 7.88, 2.85, 1.01	10000/-, 3000/-, 1500/-	2024-25 నుండి 2026-27 వరకు	[illegible] 12.00 [illegible]
6	[illegible]	295/15	4-85	3000/-	2024-25 నుండి [illegible]	[illegible]
7	[illegible]	1121, 444,451, 1329/1, 1329/1	1.1, 2.24, [illegible], 0.68	[illegible], 3000/-, 1500/-	2024-25 నుండి 2026-27 వరకు	01.06.2024 ఉదయం 10.00 [illegible]
8	[illegible]	198, 444,453, 1199	3.33, 1.98, 1.06	5000/, 3000/-, 2000/-	2024-25 నుండి 2026-27 వరకు	01.06.2024 ఉదయం 10.00 [illegible]
9	[illegible]	127/1, 322/2, 35	2.4, 3.19, 3.77	5000/-, 3000/-, 3000/-	2024-25 నుండి [illegible]	01.06.2024 ఉదయం 10.00 [illegible]
10	[illegible]	1124, 50/1	5.18, 3.04	10000/-, 3000/	2024-25 నుండి [illegible]	01.06.2024 [illegible]
11	[illegible]	92/2, 47/1	1.2, 2.81	2000/-, 3000/-	2024-25 నుండి [illegible]	[illegible]
12	[illegible]	221/4, [illegible]	[illegible], 0.48	3000/-, 1000/-	2024-25 నుండి [illegible]	[illegible]
13	[illegible]	99/1, 54/6	1.6, 2.23	2000/-, 3000/-	2024-25 నుండి [illegible]	[illegible]
14	[illegible]	168/1, 168/2, 177/1	1.93, 1.05, 1.12	3000/-	2024-25 నుండి [illegible]	[illegible]
15		88/1	1.6		[illegible]	[illegible]
16	[illegible]	54/5, 54/3	2.23, 0.28	3000/-	[illegible]	[illegible]

[illegible]

తేది. 26-05-2024

ఇట్లు : కార్యనిర్వహణాధికారి – [illegible]